క్లుప్తంగా

వృద్ధాశ్రమానికి ఆర్థిక సాయం

దేవరపల్లి: కృష్ణంపాలెంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మెమోరియల్ ట్రస్ట్ వృద్ధాశ్రమానికి నల్లజర్ల మండలం చోడవరానికి చెందిన అల్లాడ రామకృష్ణ, దొడ్డిగర్ల గంగధరం రూ.20,110 ఆర్థిక సాయం అందించారు. ఈ సాయాన్ని గురువారం దేవరపల్లిలోని క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే తలారి వెంకట్రావు చేతుల మీదుగా ఆశ్రమం నిర్వాహకురాలు జి.శ్యామలాదేవికి అందజేశారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

గోపాలపురం: గ్రామీణ ప్రాంతాలల్లో ఉన్న పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయడం అభినందనీయమని సర్పంచ్ గోళ్ల కుమార్ అన్నారు. మండలంలోని వేళ్లచింతల గూడెం ఎంపీయూపీ పాఠశాలలో అంతర్జాతీయ ఉపాధాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో పదేళ్లుగా పని చేస్తున్న ఉపాధ్యాయుడు గంగులగుర్తి వెంకటేశ్వరరావును గురువారం ఘనంగా సత్కరించారు. ఎంపీటీసీ సనమండ్ర లాజర్, గ్రామ పెద్దలు పసలపూడి అబ్బులు, కౌలూరి రాజు, ఇంటి హేమశిరీష, సీఆర్‌పీ కొయ్య నాగరాజు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

నిడదవోలు: రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు గురువారం పౌష్టికాహారం పంపిణీ చేశారు. రొటేరియన్ గుంటుపల్లి శ్రీనివాసరావు ఆర్థిక సాయం అందించారు. రోటరీ డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ గవర్నర్ పోలదాసు శ్రీనివాసరావు, క్లబ్ కార్యదర్శి గుంటుపల్లి శివకుమార్, కోశాధికారి కాళ్ల రాంబాబు, గోపిరెడ్డి శ్రీనివాసరావు, కొత్తపల్లి నాగేశ్వరరావు, పాన్నా సుబ్రహ్మణ్యం, గొన్నాబత్తుల రామారావులు పాల్గొన్నారు.

మాజీ ప్రిన్సిపాల్‌కు సత్కారం

నిడదవోలు: అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో గురువారం మాజీ ప్రిన్సిపాల్ లక్కరాజు జానకిరామారావు, రిటైర్డు ఉపాధ్యాయుడు నిడమర్తి గంగరాజులను సత్కారించారు. పట్టణ బీజేపీ అధ్యక్షుడు నీలం రామారావు, ఎ.విజయకృష్ణ, నిడమర్తి రామచంద్రరావు భాస్కరరావు, ఎ.వీర్రాజు, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో రక్తదానం



కొవ్వూరు ఏబీఎన్ అండ్ పీఆర్ఆర్ కళాశాలలో రక్తదానం చేస్తున్న విద్యార్థులు

కొవ్వూరు: పట్టణంలోని ఏబీఎన్ అండ్ పీఆర్ఆర్ కళాశాలలో ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్‌వీ సుబ్బారావు రక్తదానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల సిబ్బంది, విద్యార్థులు 75 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రాజమహేంద్రవరం బ్లడ్ డోనేషన్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుజాత, కొవ్వూరు బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు జి.అరుణ్‌కుమార్, జీఏ నీలిమ, కళాశాల ఎన్ఎస్ఎస్ పీవో పి.శ్రీనివాస్ ప్రవీణ్, కళాశాల పీడీ పి.మురళీ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారావుకు నివాళి

ఉండ్రాజవరం: వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నాయకుడు స్వర్గీయ బూరుగుపల్లి చిన్నారావు జయంతి సందర్భంగా గురువారం చిన్నారావు నివాసంలో ఆయన చిత్రపటానికి, పంచాయతీ కార్యాలయం వద్ద, కచేరి సావిడి వద్ద చిన్నారావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఏపీ సీడ్స్ మాజీ డైరెక్టర్ బూరుగుపల్లి చిన్న కృష్ణమూర్తి, బూరుగుపల్లి సత్యకుమార్, సర్పంచ్ మెండే వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు మైత్రి కమిటీ ఏర్పాటు

దేవరపల్లి: ఈ ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు కలెక్టర్ మాధవీలత ఉత్తర్వుల మేరకు వివిధ శాఖల అధికారులతో మైత్రి కమిటీ ఏర్పాటు చేసినట్టు తహసీల్దార్ ఎం.రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మైత్రి కమిటీలో ఎం.రామకృష్ణ(తహసీల్దార్), డీబీఆర్ కృష్ణంరాజు(ఎంపీడీఓ) కె.విజయ్(వ్యవసాయాధికారి), కె.శ్రీహరిరావు(ఎస్సై), గెడా రాంబాబు(మండల అగ్రికల్చర్ సలహామండలి సభ్యుడు), సీహెచ్ హరిబాబు(రైస్‌మిల్లు యాజమాని), ఎస్‌కే జెనీర్(ఎంవీఐ), పెండ్యాల శాంతి రాజు(అసిస్టెంట్ లేబరు అధికారి), మండా పెద బాబు(సీఈఓ యర్నగూడెం సొసైటీ), ఎ.సత్యనారాయణ(ఎంఎస్ఓ) కమిటీ సభ్యులుగా ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ సభ్యులు ఈ నెల 5, 18, నవంబరు 9, 23, డిసెంబరు 7, 21 తేదీల్లో కార్యక్రమాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

గోపాలపురం: స్థానిక గౌతమి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్టు కళాశాల కరస్పాండెంట్ కేఏ స్‌డీ ఆశీర్వాదం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 4వ తేదీన ఏలూరులో జరిగిన జిల్లా స్థాయిలో నిర్వహించిన ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి విద్యార్థులు ఈనెల 7 ,8, 9 తేదీల్లో చిత్తూరు జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. వారిని పలువురు అభినందించారు.

నిరాశలో నిమ్మ రైతులు

- దిగుబడి అంతంత మాత్రం
- మార్కెట్‌లో తగ్గిన ధర
- 4 వేల ఎకరాల్లో సాగు



దేవరపల్లి మండలం యాదవోలు మార్కెట్‌కు అమ్మకానికి వచ్చిన నిమ్మకాయలు

దేవరపల్లి: ఆశించిన ఆదాయం రాకపోవడంతో నిమ్మ రైతులు నిరాశకు గురవుతున్నారు. మార్కెట్లో ధర హెచ్చుతగ్గుల్లో నడుస్తున్నందున నష్టాలను చవిచూస్తున్నారు. నిమ్మకాయలు ఏడాదిలో మూడు కాలల్లోనూ పంట దిగుబడి వచ్చినా కాపు అంతంత మాత్రంగానే ఉంది. దీనికి తోడు కాయ సైజు తగ్గడంతో అమ్మకాలు నీరసించాయి. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని మెట్ట ప్రాంతంలో 4 వేల ఎకరాల్లో నిమ్మ సాగవుతోంది. ఉద్యానవన పంటల్లో భాగంగా రైతులు నిమ్మకాయల సాగు చేస్తున్నారు. దాదాపు 10 మండలాల్లో నిమ్మసాగు జరుగుతుండగా, అత్యధికంగా యాదవోలులో సుమారు 1000 ఎకరాల్లో నిమ్మ తోటలు ఉన్నాయి.

తగ్గిన ధర

మార్కెట్లో కిలో నిమ్మకాయల ధర రూ.20 నుంచి రూ.35 వరకూ పలుకుతోంది. కాయ సైజును బట్టి అమ్ముడుపోతున్నాయి. సెప్టెంబరులో కిలో రూ.60 ధర పలకగా, ఈ నెలలో గరిష్టంగా రూ.35 ధర పలుకుతోంది. ఈ ధరపై రైతులు నిరాశ చెందుతున్నారు. రోజురోజుకు పెరుగుతున్న పెట్టుబడులకు మార్కెట్లో లభించే ధరకు పొంతన లేకదని రైతులు వాపోతున్నారు. 2021లో మార్కెట్లో కిలో నిమ్మకాయలు రూ.180 నుంచి రూ.200 పకలడంతో రైతులు ఆర్థికంగా లాభపడ్డారు. ఎకరాకు సుమారు 60 నుంచి 70 బస్తాలు దిగుబడి రావడంతో సుమారు రూ.3 లక్షలు ఆదాయం వచ్చింది. 2002 సీజన్‌లో కిలో రూ.45 నుంచి 60 పలకడంతో గిట్టుబాటు ధర రాక రైతులు నష్టపోయారు. ఎక్కువ మంది రైతులు కౌలుదారులు కావడంతో గిట్టుబాటు కాలేదని చెబుతున్నారు. అప్పటిలో దిగుబడి ఉన్నా ధర లేక నష్టపోయామని రైతులు తెలిపారు.

యాదవోలు మార్కెట్ నుంచి ఎగుమతి

తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం యాదవోలు నిమ్మమార్కెట్‌కు రోజుకు సుమారు 600 బస్తాల(30టన్నుల) నిమ్మకాయలు అమ్మకానికి వస్తుంటాయని వ్యాపారులు చెబుతున్నారు. ఇక్కడ రైతులే సంఘంగా ఏర్పడి రైతుల నుంచి నిమ్మకాయలను ఎటువంటి కమీషన్ లేకుండా కొనుగోలు చేసి పట్టణ ప్రాంతాలు, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి



దేవరపల్లిలో సాగు చేస్తున్న నిమ్మతోట

చేస్తుంటారు. మార్కెట్లో కాయలు కొనుగోలు చేసిన వెంటనే రైతులు నగదు చెల్లిస్తారు. దీంతో యాదవోలు నిమ్మమార్కెట్‌కు మంచి గుర్తింపు ఉంది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని దేవరపల్లి, గోపాలపురం, నల్లజర్ల, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, టి.నర్సాపురం మండలాల నుంచి రైతులు యాదవోలు మార్కెట్‌కు నిమ్మకాయలను తీసుకువచ్చి అమ్మకాలు జరుపుతారు. సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మార్కెట్ జరుగుతుంది. రామమండ్రి నుంచి కూడా వ్యాపారులు ఇక్కడకు వచ్చి కాయలు కొనుగోలు చేస్తారు. ఏలూరు మార్కెట్ తర్వాత యాదవోలు మార్కెట్‌కు మంచి గుర్తింపు ఉందని వ్యాపారులు అంటున్నారు.

> **వేసవి దిగుబడిపైనే ఆశలన్నీ..**
>
> 
>
> నిమ్మ మార్కెట్ ఒడిదొడుకుల్లో ఉంది.ఆశించినట్టు ధర లేదు. కిలో రూ.20 నుంచి రూ.35 ధర పలుకుతోంది. గిట్టుబాటు కావడంలేదు. ఈ సీజన్‌లో కిలో కనీస ధర రూ.70 ఉంటే గిట్టుబాటు అవుతుంది. ఏడాదికి మూడు కాపులు వస్తుంది. ఇప్పుడు వచ్చే పూత వేసవిలో దిగుబడి వస్తుంది. మా ఆశలన్నీ వేసవి మార్కెట్‌పైనే. యాదవోలు మార్కెట్‌కు అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు ఉంది. నిమ్మసాగు చేస్తున్న రైతుల్లో ఎక్కువ మంది కౌలుదారులే ఉన్నారు. శీతల గిడ్డంగి ఉంటే రైతులందరికీ ఎంతో మేలు జరుగుతుంది.
>
> – అనిశెట్టి సూర్యచంద్రరావు, రైతు, యాదవోలు, దేవరపల్లి మండలం

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం

- రాష్ట్ర హోమ్ మంత్రి తానేటి వనిత
- గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు



అరికిరేవులలో స్కానింగ్ చేయించుకుంటున్న వ్యక్తి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసు కుంటున్న మంత్రి వనిత

కొవ్వూరు: ఆరోగ్య ఆంధ్రప్రదేశే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సురక్ష కార్యక్రమాలు అమలు చేస్తున్నారని రాష్ట్ర హోమ్ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. అరికిరేవుల గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంత్రి వనిత ప్రారంభించారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను ఆమె పర్యవేక్షించారు. ఈ శిబిరంలో 416 మందికి వివిధ రకాల ఆరోగ్య సమస్యలపై పరీక్షలు చేసి మందులు అందజేశారు. స్థానిక సర్పంచ్ మట్టా శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు చావా నానిబాబు, నాయకులు చావా దామోదరరావు, ఎం.రాజేష్, మండల పార్టీ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, దొమ్మేరు పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్.ధర్మరాజు పాల్గొన్నారు.

అనుమునిలంకలో..

నల్లజర్ల: పోతవరం పీహెచ్‌సీ పరిధి అనుమునిలంక గ్రామ పంచాయతీలో యూపీ స్కూలులో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. శిబిరాన్ని ఎంపీటీసీ సభ్యులు నాయుడు రామకృష్ణ ప్రారంభించారు. ఎమ్మెల్యే తలారి వెంకట్రావు శిబిరాన్ని సందర్శించారు. ఐసీడీఎస్ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహర ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు 412 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దారు కిశోర్‌కుమార్, ఎంపీడీఓ రాజశేఖర్, నల్లజర్ల, పోతవరం సొసైటీ అధ్యక్షులు కారుమంచి రమేష్, పి.హరేరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చెంతకే వైద్యం.. పల్లెల్లో ఆనందం

నిడదవోలు రూరల్: ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని సమిశ్రగూడెం జెడ్పీ హైస్కూలు ఆవరణలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును ఎంపీపీ భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, వైస్ ఎంపీపీ వడల రత్నకుమారి, సర్పంచ్ దేశాబత్తుల జ్యోత్స్నప్రియాంకలు గురువారం ప్రారంభించారు. సమిశ్రగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి ఎ.అమరేంద్ర పర్యవేక్షణలో స్పెషలిస్ట్ డాక్టర్లు రోగులను పరీక్షించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ, సొసైటీ అధ్యక్షుడు గజ్జరపు శ్రీరమేష్ , ఎంపీటీసీ సభ్యురాలు అంగర ఝాన్సీరాణి, నాయకులు దేశాబత్తుల నాగు, వడల అంబేడ్కర్, తహసీల్దార్ ఎం.గంగరాజు, ఎంపీడీఓ పి.శామ్యూల్, కార్యదర్శి ప్రకాశరావు, సచివాలయ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల చెంతకు వైద్య బృందాలు

దేవరపల్లి: ప్రజల చెంతకు వైద్య బృందాలు తరలి వస్తున్నారని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. ధుమంతునిగూడెంలోని గ్రామ సచివాలయం వద్ద గురువారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే తలారి వెంకట్రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరంగం రామలక్ష్మి, ఎంపీపీ కేవీకే దుర్గారావు, జెడ్పీటీసీ సభ్యురాలు పొట్టి స్వర్ణలత, ఎంపీటీసీ సభ్యులు కడలి చిట్టిబాబు, వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు, మండల ప్రత్యేక అధికారి జి. రాధాకృష్ణ, ఎంపీడీఓ డీబీఆర్ కృష్ణంరాజు, తహసీల్దార్ ఎం. రామకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



అనుమునిలంకలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శనను తిలకిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు



సమిశ్రగూడెంలో రోగులకు మందులు అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, స్థానిక నాయకులు, వైద్యులు

ఉండ్రాజవరంలో..

ఉండ్రాజవరం: మండల కేంద్రమైన ఉండ్రాజవరం-2 గ్రామ సచివాలయం వద్ద గురువారం పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ ఉషాదేవి ఆధ్వర్యంలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యులు 495 మందికి పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 49 మందికి శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి, ఏపీ సీడ్స్ మాజీ డైరెక్టర్ బూరుగుపల్లి చినకృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ ఎస్.సరోజ, సర్పంచ్ మెండే వెంకట్రావు, తహసీల్దార్ జి.కనకరాజు, ఎంపీటీసీ సభ్యుడు గాడి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడికి వైద్యం అందించడమే లక్ష్యం

ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

పెరవలి: ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు పేర్కొన్నారు. అన్నవరప్పాడులో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి ప్రశంగించారు. ఈ వైద్య శిబిరంలో 313 మందికి పరీక్షలు చేసి, మందులు అందించారు. అందులో 21 మందిని ఆరోగ్యశ్రీకి రిఫర్ చేశామని స్థానిక వైద్యురాలు ఎం.కృష్ణవేణి తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడతూ ఈ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తహసీల్దార్ టి.రాజ రాజేశ్వరి, ఎంపీపీ కార్నెర్ల ప్రసాద్, పార్టీ అధ్యక్షులు వీరమళ్ళ సత్యనారాయణ, సర్పంచ్ పంత బాల సుందరి, సొసైటీ అధ్యక్షులు పంత నాగేశ్వరరావు, వైఎస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



అన్నవరప్పాడులో జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు

సంక్షేమ పాలనను ప్రజలకు వివరించండి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలారి

నల్లజర్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సుపరిపాలన విధానాలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు గ్రామ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ శ్రేణులకు సూచించారు. నల్లజర్ల ప్రియాంక కన్వెన్షన్ హాలులో గురువారం సాయంత్రం ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల11వ తేదీ నుంచి వచ్చే నెల11 వరకూ ప్రతి గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పాలనను వివరించాలన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాల్సిన బృహత్తర కార్యక్రమం అందరిపై ఉందన్నారు. అందుకు అందరం సిద్ధంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు కారుమంచి రమేష్, బంక అప్పారావు, అచ్యుత శివాజీ, గన్నమని సుబ్బారావు, గద్దే బాలగంగాధరతిలక్, మద్దిపాటి ప్రసాద్, పెండ్యాల హరేరామకృష్ణ, వామిశెట్టి పరమేశ్వరావు, డాక్టరు అల్లూరి సూర్యచంద్రరావు, యడ్లపల్లిమార్త, పంది సత్యనారాయణ, వేగి ప్రతాప్, తాడిగడప శ్రీనివాస రావు పాల్గొన్నారు.

ఈ నెలాఖరుకు భవన నిర్మాణాలు పూర్తి చేయాలి

పెరవలి: మండలంలో నిర్మిస్తున్న సచివాలయ భవనాలు, ఆర్‌బీకేలు, హెల్త్ క్లినిక్‌లు భవనాలు అన్ని ఈ నెలాఖరు నాటికి పూర్తవ్వాలని పంచాయతీ రాజ్ ఈఈ బి.వరప్రసాద్ ఆదేశించారు. పెరవలి మండలంలో గురువారం ఆయన అన్నవరప్పాడు, ఖండవల్లి, ముక్కామల, నల్లాకులవారిపాలెం, కొత్తపల్లి అగ్రహారం, పెరవలి, అజ్జరం, కాకరపర్రు గ్రామాల్లో సుడిగాలి పర్యటించారు. ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న పనులు ఉన్న భవనాలు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈనెలాఖరు నూటికి నూరు శాతం పనులు పూర్తి అవ్వాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మండలంలో 18 గ్రామాల్లో 20 సచివాలయాలు, 20 ఆర్‌బీకేలు, 20 హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణం జరుగుతోందన్నారు. డీఈ దుర్గా ప్రసాద్, ఏఈ రామచంద్రరెడ్డి, గ్రామ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పెరటి కోళ్ల పెంపకంపై అవగాహన

చాగల్లు: మండల పశు వైద్యశాల ఆధ్వర్యంలో చాగల్లు-3 సచివాయలం వద్ద పెరటి కోళ్ల పెంపకం, పాడి రైతులకు అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. పశువైద్యాధికారి డాక్టర్ యు.ముఖేష్ రైతులకు కోళ్లలో వచ్చే వ్యాధులు, నివారణా చర్యలు, జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం, పెయ్య దూడల పథకం ప్రభుత్వ పథకాలు తదితర వాటిపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లివర్ టానిక్, ఖనిజ లవణ మిశ్రమ మందులు ఉచితంగా పంపిణీ చేశారు. మండల రైతు సంఘం సభ్యులు గారపాటి, వెంకట సుబ్బారావు, కంకటాల, బుద్దుడు, కౌతారు, నాగేశ్వరరావు, సురేష్ పాల్గొన్నారు.

గ్రామాల్లో స్వచ్ఛత ఏక్ సంకల్పం ర్యాలీలు



బ్రాహ్మణగూడెంలో ర్యాలీ చేస్తున్న దృశ్యం

చాగల్లు: స్వచ్ఛత ఏక్ సంకల్పం కార్యక్రమంలో భాగంగా మండలంలో గురువారం బ్రాహ్మణగూడెం గ్రామంలో గ్రామ సచివాలయం ఆధ్వర్యంలో ర్యాలీ, గ్రామసభ నిర్వహించారు. ముందుగా మెయిన్‌రోడ్డులో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మానవహారం చేశారు. స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సచివాలయం వద్ద గ్రామసభ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.రాకేష్, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

దేవరపల్లి: స్వచ్ఛత ఏక్ సంకల్పం కార్యక్రమంలో భాగంగా దేవరపల్లిలో అంబటి సత్యనారాయణరావు జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పరసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఉండ్రాజవరం: మండలంలో గురువారం స్వచ్ఛత ఏక్ సంకల్ప కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ సిబ్బంది, పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులచే ప్రతిజ్ఞలు చేయించి, మానవహారాలు, ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ ఆయాలు పాల్గొన్నారు.

పెరవలి: మండలంలో కానూరు, నడుపల్లి గ్రామాల్లో స్వచ్ఛత ఏక్ సంకల్ప ర్యాలీ నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ బాల సరస్వతి మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు వాడవద్దని, క్లాత్ బ్యాగ్‌లు వాడాలన్నారు. చెత్త లేని గ్రామం స్వచ్ఛమైన గ్రామంగా మారాలంటే ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

తాళ్లపూడి: వేగేశ్వరపురంలో సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛతా ఏక్ సంకల్పపై పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రతపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సీహెచ్ బాలామణి, పంచాయతీ కార్యదర్శి డీఏస్‌సీ శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు. తాళ్లపూడిలోని ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆశా అలేఖ్య ఆధ్వర్యంలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల హెచ్ఎం సుబ్బలక్ష్మి, సచివాలయ సిబ్బంది జి గణేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జగనన్న లేఅవుట్‌లో గృహ ప్రవేశాలు



పోతవరంలో ఇంటిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

నల్లజర్ల: పోతవరంలో జగనన్న లేఅవుట్‌లో పూర్తయిన ఇళ్లను ఎమ్మెల్యే తలారివెంకట్రావు గురువారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఇక్కడ 218 ఇళ్ల స్థలాలు పంపిణీ చేయగా దాదాపు 155 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యాయి. మరి కొన్ని వివిధ దశల్లో ఉన్నాయి. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ డీఈ శేఖర్, ఏఈ శివ, సర్పంచ్ నూతికుర్తి లక్ష్మణరావు, ఎంపీటీసీ పాపా నాగేశ్వరావు, సొసైటీ అధ్యక్షులు పెండ్యాల హరేరామకృష్ణ, పిచ్చుకుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన భావితరాలను అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యం



చంద్రవరంలో వంటపాత్రలు పరిశీలిస్తున్న మంత్రి తానేటి వనిత

చాగల్లు: ఆరోగ్యకరమైన భావితరాలను అందించాలనే లక్ష్యంతో ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత తెలిపారు. చంద్రవరంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గోరుముద్ద(మధ్యాహ్న భోజన) పథకం అమలవుతున్న తీరుపై వంట ఏజెన్సీ నిర్వాహకులతో మంత్రి వనిత గురువారం మాట్లాడారు. ఈ సందర్భంగా వంట నిర్వాహకులకు వంట చేయడానికి ప్రభుత్వం అందించిన స్టీల్ పాత్రల కిట్లను అందజేశారు. వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, సర్పంచ్ మద్దిపాటి శ్రీరామమూర్తి, ఎంపీడీవో బి.రాంప్రసాద్, తహసీల్దార్ కె.రాజ్యలక్ష్మి, ఎంఈవో వి.ఖాదర్‌బాబు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

రఘురెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాజీవ్‌కృష్ణ

నిడదవోలు రూరల్: కోరుమామిడి సొసైటీ అధ్యక్షుడు వింతా గంగాధరరెడ్డి సోదరుడు రఘురెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను ప్రభుత్వ సలహాదారుడు ఎస్.రాజీవ్‌కృష్ణ గురువారం పరామర్శించారు. రఘురెడ్డి చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ వెలగన పోలయ్య, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు ముళ్లపూడి శ్రీనివాస్‌కుమార్ చౌదరి, నాయకులు సుంకవల్లి శ్రీహరి, కానుబోయిన శేషు, మద్దాల ప్రభు, మానుకొండ చంద్రబాబు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న బియ్యం పట్టివేత

కొవ్వూరు: దేవరపల్లి నుంచి రాజమహేంద్రవరం ఆటోలో అక్రమంగా తరలిస్తున్న బియ్యాన్ని పౌర సరఫరాలు, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. గురువారం ఉదయం పట్టణ శివారున ఉన్న గామన్ ఇండియా టోల్ ప్లాజా వద్ద ఆటోని ఆపి తనిఖీ చేయగా 16 ముఠల్లో ఉన్న 520 కిలోల రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్టు గుర్తించారు. ఆటోను స్వాధీనం చేసుకుని, ఇన్నీసుపేటకి చెందిన ఆటోడ్రైవర్ బర్ల రామారావును పట్టుకుని పట్టణ పోలీసులకు అప్పగించారు. ఆటోలోని 520 కిలోల బియ్యాన్ని ఉనగట్లలో పౌర సరఫరాల శాఖ గోడౌన్‌కి తరలించినట్టు సీఎస్‌డీటీ జి.బాపిరాజు తెలిపారు. రాజమహేంద్రవరంలో పౌల్ట్రీ ఫీడ్స్ విక్రయించే దుకాణం యాజమాని రాజు అనే వ్యక్తి ఈ బియ్యం తీసుకుని రమ్మరని, నగరంలోకి వచ్చిన తర్వాత ఎక్కడి తీసుకుని రావాలో అడ్రస్ చెబుతానని చెప్పినట్టు ఆటో డ్రైవర్ చెబుతున్నట్టు సీఎస్‌డీటీ తెలిపారు. దీంతో రాజు అనే వ్యక్తిపై కుడా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు ఎస్సై జె.జగన్నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

సారా బట్టీలపై దాడి

నల్లజర్ల: తెలికిచెర్ల శివారులో నిర్వహిస్తున్న సారా బట్టీలపై దేవరపల్లి ఎస్ఈబీ అధికారులు సిబ్బందితో గురువారం దాడి నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన బొల్లం సత్యనారాయణను అదుపులోకి తీసుకుని, 300 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్టు ఎస్ఈబీ సబ్ ఇన్‌స్పెక్టర్ పి.సుధీర్ తెలిపారు. సత్యనారాయణను కోర్టుకు హాజరుపరచగా రిమాండ్ విధించినట్టు చెప్పారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

నిడదవోలు డివిజన్

90102 34548 (కొవ్వూరు)

90100 51493 (నిడదవోలు)

90100 68395 (గోపాలపురం)

Office mail : tpgadvt@gmail.com